బైబిల్‌లోని 10 అమూల్యమైన సిద్ధాంతములు

# దేవుడు ఎవరు
# మరియు
# ఆయన ఏమి చేసెను

Dr. DAVID A. DEWITT

Printed by : **M. THOMAS & DANA**

**ENGLISH TO TELUGU TRANSLATION**
ఇంగ్లీషు నుండి తెలుగులోనికి అనువాదం
డి. సునీల్ కుమార్ & యన్. హవీలా

# దేవుడు ఎవరు మరియు
# ఆయన ఏమి చేసెను?

2000 సం॥ క్రితం దైవభక్తి కలిగిన పురుషుడు మరియు స్త్రీ ఈ ప్రశ్నకు జవాబును బైబిల్‌లో కనుగొన్నారు అని మనకు తెలుసు.

దేవుడు : తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ.

దేవుడు ఏమి చేసెను : ఈయన కాపడును.

దేవుడు ఆయన మందిరమును నిర్మించును.

దేవుడు బైబిల్‌లో ఆయన గురించి మనకు తెలియపరచును.

దేవుడు తన ప్రజలను పవిత్రపరచును.

దేవునితో ప్రజలు సంబంధం కలిగి ఉండును.

దేవుడు దేవదూతలను ఉపయోగించెను

దేవుడు పాపమును తొలగించును.

వీటిని మనము 10 అమూల్యమైన సిద్ధాంతములుగా పిలుస్తాము.

# బైబిల్‌లోని 10 అమూల్యమైన సిద్ధాంతములు ఏమిటి?


ముందుగా మనము ఒక్కొక్క సిద్ధాంతమును వివరించే ముందు దానిని ముఖ్యముగా అర్ధము చేసుకొని "అమూల్యమైన సిద్ధాంతానికి" అర్ధము తెలుసుకోవాలి. మనము ఉపయోగిస్తున్న ఈ పదమునకు అర్ధము బైబిల్ సంబంధమైన ఆలోచనలు బోధించడానికి ఆలోచన పెంపొందించడానికి 2000 సం॥ క్రితం దైవభక్తి కలిగిన క్రైస్తవులు, పురుషులు మరియు స్త్రీలు అమూల్యమైన క్రైస్తవ విశ్వాసానికి సమ్మతించారు. మిగిలిన పదములలో మనము అగస్టీన్, మార్టీన్ లూథర్, జాన్ కాల్విన్, చార్లెస్ వెస్లీ, జోనాతాన్ ఎడ్వర్డేస్, సి.ఐ. సోఫీల్డ్, ఫ్రాన్సిస్ స్కేఫర్ మరియు బిల్లీగ్రహమ్ ఇటువంటి ప్రజలను "బైబిల్‌లోని అతి ప్రాముఖ్యమైన పాఠము ఏమిటి"? అని అడిగినట్లయితే అందరు కాకపోయిన కొందరు దీనికి సమ్మతిస్తారు.

ఈ సిద్ధాంతములు అర్ధము చేసుకోవడానికి మరియు గుర్తు చేసుకోవడానికి సులువైన విధానాన్ని చూద్దాము 1) దేవుడు ఎవరు మరియు 2) దేవుడు ఏమి చేసెను. "దేవుడు ఎవరు" అనే పాఠములో గీయబడిన చిత్రంలో మూడు వృత్తాలను త్రిభుజాకారంలో కలపండి. ఈ త్రిభుజాకారంలో పైన ఉన్న వృత్తంలో "తండ్రి" అని వ్రాయండి క్రింద ఎడమవైపున ఉన్న వృత్తంలో"కుమారుడు" అని వ్రాయండి. క్రింద కుడివైపున ఉన్న వృత్తంలో "పరిశుద్ధాత్మ" అని వ్రాయండి.

"దేవుడు ఏమి చేసెను" అనే చిత్రంలో విధముగా రెండు వృత్తాలను గీయండి. ఈ రెండు వృత్తాలు దేవుని ఆధీనంలో ఉన్న వ్యక్తులను సూచిస్తాయి. ఒక్కొక్క వృత్తము ఒక్కొక్క ఉపాయమును అనుసరిస్తాయి. దేవుని కుమారుడు పవిత్రతకు ప్రముఖుడు (హెబ్రీ 12:2) మరియు మందిరమునకు అధిపతి (కొలస్సీ 1:18) తండ్రియైన పరిశుద్ధాత్మ మానవులు బైబిల్ వ్రాయుటకు ప్రోత్సహించెను (2 పేతురు 1:21) ప్రజలు పవిత్రులుగా ఉండులాగున నడిపించెను (యోహాను 16:8–14) తండ్రియైన దేవుడు దేవదూతలందరికి తండ్రి (యోబు 1:6 మరియు మానవుడు (మత్తయి 6:14) మనుషులు అందరు మరియు కొందరు దేవదూతలు యొక్క పాపమును, మనము ఈ సిద్ధాంతములో కలుపుతాము మరియు ఈ వృత్తమును మనుషులకు (రోమా 3:23) మరియు దేవదూతలకు కలుపుతాము (ఎఫెసీ 6:11,12).

అయినప్పటికిని తయారుచేసిన ఈ చిత్రము బైబిల్ సిద్ధాంతములను సులువుగా అర్ధము చేసుకోవడానికి మరియు గుర్తుచేసుకోవడానికి, కొన్ని నిబంధనలు కలిగి ఉండెను. అయితే ఒక్క విషయము, అన్ని సిద్ధాంతములలో దేవుని ఆధీనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు కలిసి ఉంటారు. ఉదాహరణకు, తండ్రి (ఎఫెసీ 1:3,4) మరియు పరిశుద్ధాత్మ (తీతుకు 3:5) అదే విధంగా కుమారుడు వీరందరు రక్షణలో కలిసి ఉంటారు. అయినప్పటికిని, ఈ చిత్రము చాలా విలువ కలిగినది ఎందుకనగా, బైబిల్‌లోని సిద్ధాంతముల గురించి, మనచుట్టు ఉన్న ప్రజల గురించి మరియు దేవుని పని గురించి తెలుసుకోవడానికి ఈ చిత్రము మనకు సహాయపడుతుంది.

# బైబిల్‌లోని 10 ముఖ్యమైన సిద్ధాంతములు ఏమిటి?




1) బైబిల్ ఉపదేశం ప్రకారము "ప్రాథమిక మూలము" లేదా " ప్రధానాంశము" అను పదములను మనము ఎప్పుడు ఉపయోగించామో వివరణ ఇవ్వండి?

2) 10 ప్రాథమిక సిద్ధాంతములను వరుస క్రమములో వ్రాసి, తండ్రి ఏమి చేసెను, కుమారుడు ఏమి చేసెను, మరియు పరిశుద్ధాత్మ ఏమి చేసెను అనే వాటిని చిత్రరూపంలో చూపించండి? మరియు బైబిల్‌లోని వచనములతో కలిపి చూపించండి?

3) ఇటువంటి చిత్రముల కారణంగా ఉండేటువంటి ప్రయోజనాలు మరియు నష్టములను వ్రాయండి?

4) బైబిల్ సంబంధమైన పాఠముల యొక్క ప్రాముఖ్యత ఎందుకు తెలుసుకోవాలి వ్రాయండి?

# దేవుడు ఏ విధముగా ఉండెను?

దేవుని యొక్క ఎక్కువ లక్షణాలను బైబిల్ మనకు ఇచ్చియున్నది. ఈ లక్షణముల యొక్క ప్రధానాంశము స్వభావము. అయితే దేవుని లక్షణాలు, ఏమి మార్పు చెందవు ఆయన ఏమి ఇష్టపడునో మనకు తెలియపరచెను. ఈ పేజీ దేవుని యొక్క 12 అమూల్యమైన లక్షణాలను వివరిస్తుంది.

**1) సర్వవ్యాపకత్వము :** అంతటా వ్యాపించినవాడు (కీర్తనలు 139:7-12) దేవుడు ప్రతి ఒక్క చోట ఉండును. అయినప్పటికిని ఆయన అన్ని చోట్ల ఉండెను, ఆయన మరొక చోట కూడా ఉ ండును. (యోబు 1:6) దేవుని కుమారుడు ఈ గదిలో కూడా ఉండును. అయితే తండ్రియైన దేవుని యొక్క కుడి పార్శ్వమును ఉండెను (హెబ్రీ 1:3)

**2) సర్వశక్తిత్వము :** (యెషయా 40:21-31) దేవుడు అధిక శక్తిగలవాడు. ఆయన ఏమి చేయాలనుకుంటాడో అది చేయగలడు. దేవుడు ఆయన స్వార్ధం కోసం ఏమి చేసుకొనలేదు. ఆయన రాళ్ళను పెద్దవిగా చేయదలచలేదు. ఎందుకనగా వారిని వెళ్ళగొట్టడానికి ఆయన ఇష్టపడలేదు.

**3) సర్వజ్ఞాని :** (కీర్తనలు 139:1-12; 1 యోహాను 3:20) దేవుడు అన్ని తెలిసినవాడు దీనికి అర్ధము దేవుడు జరుగుతున్న వాటినన్నిటిని మాత్రమే కాదు, ఏమి జరుగుతుంది, ఏమి జరిగింది, ఏమి జరగబోతుంది, ఏమి జరిగెను అన్ని తెలిసినవాడు.

**4) న్యాయాధిపతి :** (రోమా 2:11; అపోస్తలుల కార్యములు 17:31) దేవుడు అన్ని వేళలా మంచి, చెడుల విషయములలో సరియైన విధముగా వ్యవహరించును.

**5) నిత్యము :** (ఆదికాండము 21:33; కీర్తనలు 90:2) దేవునికి ప్రారంభము లేదు ఎదుగుదల మరియు ముగింపు లేదు ఆయన కాలమును సృష్టించెను కాని ఆయనకు అంతము లేదు.

**6) సర్వాధికారము :** (1 దినవృత్తాంతములు 29:11) దేవుడే సర్వాధికారి ఆయనకు తిరుగులేని అధికారము, ఆధీనము మరియు ఆదిపత్యము కలవు. ఆయన చేయనిదే ఏమి జరుగదు (యోబు 1:12, 2:6). ఆయన మానవులను, దేశములను, మరియు సాతానును తన ఆధీనంలో ఉంచును (దానియేలు 4:34,35).

**7) ఐక్యత / త్రిత్వము :** (ద్వితియోపదేశ కాండము 6:4, మత్తయి 28:19; 2 కొరింథీ 13:14) నిత్యము ముగ్గురు వ్యక్తులు భిన్నమైన విధముగా ఉన్నప్పటికి- తండ్రి, కుమార, మరియు పరిశు ద్ధాత్మ - ముగ్గురు ఒకే మనస్సును, హృదయమును మరియు ఒకే భావనను కలిగిఉన్నారు.

**8) అపరిమితము :** (1 రాజులు 8:27) దేవుడు ఎటువంటి అదుపు మరియు హద్దులు లేకుండా స్వేచ్ఛగా ఉండెను (పైన ఇచ్చిన 2వ పాయింట్ విధముగా) కొన్ని నియమాలకు హద్దులు లేవు కొన్ని నియమాలైన నీతి, క్రమబద్ధత మనము నిత్యము కలిగి ఉండాలి.


**9) సత్యము :** (యోహాను 14:6) దేవుడు పలికిన విధముగా సృష్టి అంతా  కలిగెను (తీతుకు 1:2; హెబ్రీ 6:18)

**10) పరిశుద్దత :** (యెషయా 6:3) చెడు నుండి దేవుడు వేరుపరచబడినవాడు (హెబ్రీ 1:13) ఆయన ఏ మార్గమును నాశనం చేయలేదు, రాజీపడలేదు, మరియు బయట లేదా లోపల ఏ విధంగాను అపవిత్ర పరచబడలేదు.

**11) స్థిరత్వము :** (యాకోబు 1:17) దేవుని స్వభావము మారనిది. ఏదేమైనప్పటికిని ఆయన ప్రవర్తనలో మార్పు ఉండదు. దేవుడు ఏ విధముగా చెప్పెనో ఆ విధముగా మారును (ఉదా: జంతువులను దహనబలికి తీసుకురావడం, జంతువులను దహానబలికి తీసుకురాకపోవడం), అయితే పరిస్థితులను బట్టి నియమాలు మారవచ్చు. దేవుడు ఆయన స్వభావాన్ని మార్చుకొనరు అయితే ఆయన పరిస్థితుల నియమాలను బట్టి మారును.

**12) ప్రేమ :** (1 యోహాను 4:8) దేవుని యొక్క కార్యములు ఇతరుల పక్షమున మంచివిగా ఉండును. ఇప్పుడు, ఇక్కడ మనము స్పష్టముగా చూసినట్లుయితే తండ్రియైన దేవుడు తన సొంత కుమారుని మన రక్షణ కొరకు బలి అర్పించెను (యోహాను 3:16).

## దేవుడు ఏ విధముగా ఉండెను?




1) దేవుని యొక్క 12 లక్షణాలను వరుసగా వ్రాసి, బైబిల్ వచనముల ప్రకారము ఒక్కొక్క దానిని సంక్షిప్తంగా నిర్వచించి ప్రతి లక్షణమునకు వివరణ ఇవ్వండి?

2) మూడు " సర్వము"ల గురించి మనము ఏమి మనస్సులో ఉంచుకోవాలో కొన్నింటిని సూచించండి?

3) పరిశుద్ధత – స్థిరత్వము, న్యాయాదిపతి – న్యాయము, నిత్యము అపరిమితము, ఐక్యత– త్రిత్వము మరియు, సత్యము – ప్రేమ వీటి మధ్య ఉన్న సమానత్వములను మరియు వ్యత్యాసములను వ్రాయండి?

4) దేవుడు ఆయన గురించి ఎక్కువగా ఎందుకు చెప్పెను అని నీవు అనుకుంటున్నావు మరియు ఈ కార్యక్రమముల నిమిత్తము మన జీవితంలో వచ్చిన వ్యత్యాసములను వ్రాయండి?

# తండ్రియైన దేవుడు ఏ విధముగా ఉండెను?

తండ్రియైన దేవుని వైపు మన దృష్టి ఉంచినట్లుయితే దైవత్వంతో “దేవుడు ఏమి పనులు చేసారు?” ముఖ్యంగా తండ్రియైన దేవుని యొక్క లక్షణాలు ఏమిటో మనం అడగవచ్చు. నాలుగు అమూల్యమైన పనులు మనము ముఖ్యముగా గమనించవచ్చు. తండ్రి యొక్క కడపటి వర్ణనలు 1) ప్రణాళిక చేయువాడు 2) సమకూర్చువాడు 3) ఉపదేశించువాడు 4) కాపాడువాడు. దీనిని ఒక వృత్తాకార బొమ్మ రూపంలో చిత్రికరించి దానిని నాలుగు భాగాలుగా విభజించండి. ఇప్పుడు, “కాపాడువాడు” అన్న పదమును ఎడమవైపున వ్రాయండి, “ప్రణాళిక చేయువాడు” అన్న పదమును పై భాగమున వ్రాయండి, “ సమకూర్చువాడు” అన్న పదమును కుడివైపున వ్రాయండి, “ఉ పదేశించువాడు” అన్న పదమును క్రింది వైపున వ్రాయండి. మనం ఇప్పటి వరకు చర్చించుకున్న ఈ భావన చిత్రరూపంలో చూచుటకు మనకు సహాయపడుతుంది.


తండ్రియైన దేవుడు ప్రణాళిక చేయువాడు. 1) సృష్టి గురించి ఆయన అన్నియు ప్రణాళిక చేసెను (యోబు 38-41) 2) విశ్వాసులందరి రక్షణ కొరకు ప్రణాళిక చేసెను (ఎఫెసీ 1:3-11). అయినప్పటికిని ప్రజలు మరియు దేవదూతలు వారి యొక్క సొంత నిర్ణయాలు చేయలేదు అని అర్థము కాదు. దేవుడు అన్ని విషయాల గురించి పూర్తిగా ప్రణాళిక చేసెను అనేది సత్యము (రోమా 9:15-23) అక్కడ ఇది అకస్మాత్తుగా జరిగిన పని కాదు (రోమా 8:28-39) మనము సరియైన నిర్ణయాలు తీసుకొంటే దానికి మనమే జవాబుదారులము (యోహాను 3:16; ప్రకటన 22:17) మానవుని బాధ్యతలు మరియు దైవసంబంధమైన సర్వాధికారముల ఏకభావమునకు కారణములు మనము కనుగొనుట కష్టతరము. దేవుని గురించి సరిపోయిన సమాచారాన్ని మనము కలిగిలేము ఆ రెండింటిలో సత్యము ఏమిటో దేవుడే చూడవలెను.

ఈయన సమకూర్చువాడు కూడా ఆయన అక్కడ ఏమి సమకూర్చునో మూడు మార్గములు కలవు. ఆయన ఇచ్చునవి : (1) శరీరమునకు కావలసిన వాటిని ఇచ్చును (మత్తయి 6:25-34) (2) ఆత్మ సంబంధమైన సమస్యలకు బలమునిచ్చును (కీర్తనలు 1:1-3) మరియు (3) విడిపించువాడు (ఆదికాండము 22:14)

తండ్రియైన దేవుడు ఆయన పిల్లలకు ఉపదేశించువాడు. (హెబ్రి 12:7-13) మనకు దేవుడు ఉపదేశించువాడు అని తెలియపరుస్తుంది. అయినప్పటికిని దేవుడు పాపమును శిక్షించును కాని హెబ్రి 12లో ఇది ముఖ్యమైన విషయం కాదు. ఉపదేశము యొక్క ఉద్దేశ్యము దిద్దుబాటు చేయడం. మనము సరియైన మార్గములో వెళ్ళుటకు మనకు బోధిస్తున్నది. (ఎ) మనలను నాశనం చేయు పనులను దూరంగా ఉంచాలి. (బి) కొన్ని మంచి పనులను మనము కొనసాగించాలి.

తండ్రి మూడు మార్గాలలో  రక్షించువాడు (1) ఆయన ప్రజలను పరిశీలించుచు వారు ఎప్పుడు ఎక్కడ నివసించాలో నిర్ణయించువాడు (అపోస్తలుల కార్యములు 17:24-28) (2) ఈయన ఇశ్రాయేలు దేశమును కాపాడును (హోషేయ 1:11-2:1) అదే విధంగా దేవుడు ఇశ్రాయేలీయులతో చెప్పినట్లు ప్రపంచమంతటిని స్వాధీన పరచుకొనును మరియు శిక్షించెను. (సరిగ్గా ఏమి జరిగెనో అధేవిధంగా) ఆయన వారిని మరల కలిపెదను అని మరియు వారందరిని కాపాడెదను అని చెప్పెను (ఇప్పుడు ఏమి జరుగుచ్చున్నదో అలాగున), మరియు మిగిలిన యూదులలోని విశ్వాసులు ఏదో ఒక రోజున ఆయన ప్రజలు అవుతారు (3) దేవుడు విశ్వాసులందరికి రక్షకుడు. ఎవరైతే ఆయన మీద ఆధారపడుతారో ఆయన వారి అవసరములను తీర్చును (కీర్తనలు 23).

# తండ్రియైన దేవుడు ఏ విధముగా ఉండెను?




1) తండ్రియైన దేవుడు చేసిన నాలుగు పనులను బైబిల్ సంబంధమైన కొన్ని ఉదాహరణలతో వ్రాయండి?

2) హెబ్రీ 12:7–13 ప్రకారం దేవుడు మనకు ఏమి నేర్పించెను? మన యొక్క జీవితాలలోకి తీసుకొనబడిన దేవుని యొక్క ఉపదేశబలములు నమూనాలు కొన్నింటిని వ్రాయండి?

3) దేవుడు ప్రతి ఒక్కదాని గురించి ఏ విధముగా ప్రణాళిక చేసెను అని నీవు తెలుసుకున్నావు? దేవుని యొక్క ప్రణాళికలో నీ యొక్క జీవితము మరియు నీ చిటికిన వేలి వరకు మోడుబారి ఉండుట మరియు నీ వివాహము కూడా ఉంచబడినవి అని నీవు అనుకుంటున్నావా?

4) నిత్యుడైన తండ్రి నీ యొక్క రోజువారి జీవిత విధానంను ఏ విధముగా ప్రభావితం చేసెను అని నీవు అనుకుంటున్నావు?

# కుమారుడైన దేవుడు ఏ విధముగా ఉండును?

దేవుని యొక్క లక్షణములను నిత్యము కొనసాగించడము మరియు కూర్చడము. కుమారుడు దైవము వద్ద ప్రత్యేకమైన పాత్రను కలిగిఉండెను. కాలక్రమేనా కుమారుడైన దేవుని యొక్క పాత్రను అర్థము చేసుకోవడం మరియు గుర్తుంచుకోవడం అనేది ఉద్దేశ్యం. ఒక వృత్తమును గీసి “కుమారుడు” అని వ్రాసి దానిని నాలుగు భాగాలుగా విభజించండి, అదే విధముగా “తండ్రి” అనునది కూడా నాలుగు భాగాలుగా విభజించండి. వృత్తం పై భాగమున “బెత్లహేమునకు ముందు” అని వ్రాయండి. కుడివైపున “బెత్లహేమునందు” అని వ్రాయండి. క్రిందివైపున “బెత్లహేము తర్వాత” అని వ్రాయండి మరియు ఎడమవైపున “ఆరోహణము తర్వాత” అని వ్రాయండి.

## బెత్లహేమునకు ముందు

దేవుని కుమారుడు బెత్లహేములో జన్మించకముందు జరిగిన మూడు పెద్ద కార్యములు గురించి మనము చెప్పుకొనబోవుచున్నాము. (1) దేవుని కుమారుడు ఆకాశమును భూమిని సృష్టించినవాడు (యోహాను 1:1–3; కొలస్సి 1:16,17; హెబ్రీ 1:10). తండ్రియైన దేవుడు కూడా సృష్టికి ప్రణాళిక చేసినవాడు. సృష్టికి నిజమైన కర్త కుమారుడు. జ్ఞానము ప్రకారము తండ్రి భావన శిల్పియై ఉండెను మరియు కుమారుడు నిర్మించువాడు

2) దేవుని కుమారుడు బెత్లహేములో జన్మింపకముందు వర్తమానమిచ్చు యెహోవాగా భూలోకములో ప్రత్యక్షమాయెనని చాలా మంది విశ్వసిస్తున్నారు. (ఆదికాండము 22:15–18; నిర్గమకాండము 3:2–6; యెహోషువ 5:13–15; న్యాయాధిపతులు 6:11–24; జెకర్యా 1:12–13)

3) ఆయన బెత్లహేములో జన్మింపకముందు ఆయన జన్మ మరియు జీవితం గురించి పాత నిబంధన గ్రంథములో ముందుగా చెప్పబడింది (కీర్తనలు 22:1, 6–8, 18; యెషయా 7:14, 9:6, 53:1–9; మలాకి 5:2).

## బెత్లహేము నందు

దేవుని కుమారుడు బెత్లహేములో జన్మించినప్పుడు ఆయన పేరు యేసు (అనగా అర్థము యెహోవా రక్షించువాడు) ఆ సమయంలో రెండు గుర్తుంచుకోదగ్గ విషయములు జరిగెను (1) ఒక ఖచ్చితముగా లేని కన్యకు ఖచ్చితమైన కమారుడు జన్మించెను (లూకా 1:35) 2) సంపూర్ణమైన దేవునికి ఖచ్చితమైన మానవత్వం కలుపబడలేదు (యోహాను 1:1–3,14). ఈయన దేవుడు మరియు మనుష్యుడు, 100% దేవుడు మరియు 100% మనుష్యుడు


## బెత్లహేము తర్వాత

బెత్లహేములో యేసు జన్మించిన తరువాత ఆయన భూలోకములో నివసించినప్పుడు నాలుగు సత్యములను ఆయన గురించి మనము తెలుసుకోవాలి. (1) ఆయన సేవకునిగా మారెను (ఫిలిప్పీ 2:5-11) 2) ఆయన శోధింపబడెను అయితే పాపము లేనివాడుగా ఉండెను (హెబ్రీ 4:15) 3) ఆయన దేవుడైనప్పటికిని మనుష్యునిగా మార్చబడెను (యోహాను 1:18) మరియు, 4) ఆయన పాపముల కొరకు బలి ఆయెను (హెబ్రి 10:10)

## ఆరోహణమైన తరువాత

దేవుడైన కుమారుడు ఆరోహణమైన తరువాత ఆయన గురించి మనము చెప్పకోదగిన సత్యములు కొన్ని ఉన్నవి : 1) ఆయనను నమ్మినవారందరికి ఆయన న్యాయాధిపతిగా ఉండును (1 యోహాను 2:1) 2) సృష్టి అంతటికిని ఆయన తీర్పు తీర్చువాడు (యోహాను 5:22) 3) ఈయనే రాజుగా ఏలును (యిర్మియా 23:5,6; లూకా 1:32-33; ప్రకటన 19:16)

# దేవుడైన కుమారుడు ఏ విధముగా ఉండెను?




1) కుమారుడైన దేవుని యొక్క నాలుగు వర్గీకరణలు : బెత్లహేమునకు ముందు, బెత్లహేము నందు, బెత్లహేము తరువాత, మరియు ఆరోహణమైన తరువాత, వీటిలో ఒక్కొక్క వర్గీకరణ గురించి బైబిల్ పరమైన ఉదాహరణలతో వివరించండి?

2) “పాపరహితమైన గర్భము” అనే సిద్ధాంతమును గురించి మీకు ఏమి తెలుసు? ఈ సిద్ధాంతము మరియు ఎటువంటి పాపము లేకుండా గర్భము దరించుట గురించి చెప్పుచున్నది.

3) యోహాను 1:14 చదవండి. దేవుడు ఎందుకు ఆయన యొక్క శరీరమును, రక్తమును పూర్తిగా మన కొరకు దారబోసి కొరడా దెబ్బలు తినెను? ఆయన మన సహవాసమును పరిశీలించెనని నీవు అనుకుంటున్నావా? క్రీస్తును గురించి భోదించుచు ఆయన పరిచర్య చేయు విధముగ ఎటువంటి ఆలోచనలు చేయును?

4) సాధారణంగా దేవుడు సృష్టించువాడు మరియు న్యాయము తీర్చువాడు,అయితే తండ్రి మరియు కుమారుడైన దేవుడు ఇద్దరు వేరువేరు పనులు చేయువారు, చాలా మంది ప్రజలలో క్రీస్తును గురించిన ఈ భావన ఏ విధముగా ఉండెను?

# దేవుడైన పరిశుద్ధాత్మ ఏ విధముగా ఉండును?

పరిశుద్ధాత్మ గురించి మనము ఆలోచించినప్పుడు 4 ప్రశ్నలు మన హృదయంలోనికి వస్తాయి.

1) ఆయన మనిషా లేదా ఊరికే బలము కలిగినవాడా?

2) ఆయన ఎటువంటి వ్యక్తిత్వమును కలిగి ఉన్నాడు?

3) ఆయన ఇప్పుడు ఏమి చేసెను మరియు గత కాలములో ఏమి చేసెను?

4) తండ్రి మరియు కుమారుని వలె ఈయన కూడా దేవుడా? కాదా?

ఈ ప్రశ్నలకు జవాబులు చూద్దాము మరియు చిత్రమును గీద్దాము. ఒక వృత్తమును గీసి దానిని మరల నాలుగు భాగాలుగా చేయండి (మనము తండ్రి మరియు కుమారుడు పాఠములో గీసిన విధముగా) పై భాగమున “వ్యక్తిత్వము” అని వ్రాయండి, కుడివైపున “ ఆయన పని” అని వ్రాయండి, క్రింది వైపున “ ఆయన దేవుడు అని వ్రాయండి, ఎడమవైపున “స్వభావము” అని వ్రాయండి.


**ఆయన వ్యక్తిత్వము :** పరిశుద్ధాత్మ వ్యక్తి అని నిరూపించవలసిన అవసరము ఉంది, ఆయన మూడు మూలకాలు కలిగి ఉండెను అందులో ఏవి వ్యక్తిత్వ స్వభావము అనేది మనము చూపవలసిన అవసరం ఉంది. బైబిల్ ప్రకారము పరిశుద్ధాత్మ జ్ఞానము కలిగి ఉండెను. (యోహాను 16:12-15, 1కొరిధి 2:10,11) భావనలు (ఎఫెసీ 4:30) మరియు ఆలోచన ( 1 కొరింధీ 12:11).

**ఆయన స్వభావము :** పరిశుద్ధాత్మ స్వభావమును, పరిశుద్ధాత్మ అను పేరు ద్వారా చూడము కాని బైబిల్ ద్వారా కూడా ఆయనను వర్ణించవచ్చును. పరిశుద్ధాత్మ ఈ విధంగా వర్ణించబడింది 1) దేవుని యొక్క ప్రజలకు ఆయన యొక్క శక్తి వస్త్రములవలె ఉండును (లూకా 24:49) 2) పావురమువలె ఆయన అన్యులను దేవుని సమక్షంలోనికి తీసుకు వస్తారు (మత్తయి 3:16) 3) అగ్ని వలె ఆయన శుభ్రము చేయును (మత్తయి 3:11,12) 4) తైలమువలె సేవకొరకు ఆయన మనలను అభిషేకించును (1 యోహాను 2:20) 5) అధికారకమైన ముద్ర ఎందుకనగా రక్షణ ద్వారా దేవుని యొక్క అధికారముతో రక్షిస్తాడు (2 కొరింధి 1:22) 6) నీటిని చల్లిన విధముగా మన జీవితానికి ఆయన ఆధారాన్ని కొనసాగిస్తాడు (యోహాను 7:38, 39) (7) గాలి వలె ఆయనను అదుపు చేయలేము పట్టుకొన లేము (యోహాను 3:8) 8) ప్రమాణము, ఎందుకనగా వాగ్ధానము ప్రకారము భవిష్యత్తులో మనకు దేవుడు (2 కొరింధీ 5:13).

**ఆయన పనులు :** ఆయన పనులు చాలా ఉన్నవి కాని మనము ఆరు పేర్లను చూద్దాము 1) ఆయన ప్రజల అవసరాలను బట్టి వారిని కాపాడుతూ మారుస్తూ ఉండును (యోహాను 16:8) 2) ఆయన పాపములను కడిగివేయును (1కొరింధి 6:11) 3) గతంలో ఆయన రెండు విశేషమైన సందర్భాలలో మనిషి యొక్క పాపములను అధిగమించును లేదా అణచివేయును. (ఎ) మనుష్యులలో ఒక కన్యయైన స్త్రీ ఎవరైతే ఎటువంటి పాపము లేకుండా దేవుని యొక్క వాక్యములో జీవిస్తూ ఉండే ఒకరికి జన్మనిచ్చెను (లూకా 1:35) మరియు బి) మానవులైన గ్రంథకర్తలు ఎటువంటి తప్పు లేకుండా దేవుని యొక్క వాక్యమును వ్రాసెను (2 పేతరు 1:21) 4) ఆయన మనకు బోధించును (యోహాను 16:12-15) 5) ఆయన మనకు దారి చూపును (రోమా 8:14,16) 6) ఆయన మన గురించి ప్రార్ధన చేయును (రోమా 8:26)

**ఆయనే దేవుడు :** అని బైబిల్‌లో స్పష్టముగా తెలియజేస్తున్నాము. 1) ఆయన తండ్రియైన దేవుడు మరియు తండ్రియైన కుమారుడు సమానము అని ప్రకటించుచున్నాడు (మత్తయి 28:19, 2కొరింధీ 13:14) 2) తండ్రి మరియు కుమారుడు వీరి సేవలో ఈయన కూడా భాగస్తుడు (యోహాను 15:26) 3) ఈయన మూడు సర్వజ్ఞానములు కలిగి ఉండెను (ఎ) సర్వశక్తిత్వము (ఆదికాండము 1:2) బి) సర్వవ్యాప్తి (కీర్తనలు 139:7) మరియు సి) సర్వసాక్షిత్వము (1 కొరింధీ 2:10,11).

# దేవుడైన పరిశుద్ధాత్మ ఏ విధముగా ఉండెను?




1) పరిశుద్ధాత్మ గురించి చర్చించి ఆయన యొక్క వ్యక్తిత్వము, స్వభావము, ఆయన యొక్క పనులు మరియు ఆయన దైవత్వమును గురించి బైబిల్‌లోని వాక్యముల ప్రకారము వివరించండి?

2) పరిశుద్ధాత్మ అనేది ఒక వ్యక్తి అంతే కాని అది ఒక బలము మరియు శక్తి సమూహము కాదు అని మనము ముఖ్యముగా ఎందుకు అర్థము చేసుకోవాలి?

3) ఒక వ్యక్తి ప్రారంభములో నమ్మిక లేనివాడుగా ఉండి తరువాత నూతన విశ్వాసిగా తరువాత పూర్ణాలోచన కలిగిన విశ్వాసిగా మారు విధానమును గురించి చర్చించి ఈ క్రమములో పరిశుద్ధాత్మ ద్వారా పరిపూర్ణమైన తరువాత మరియు నీ స్వతహాగా చేయు పనులను వివరించుము?

4) బైబిల్‌లో పరిశుద్ధాత్మ యొక్క 8 వర్ణనములను క్రమ పద్ధతిలో వ్రాయండి? దేవుని యొక్క హృదయము నుండి ఒక్కొక్క దాని గురించి ఏ విధముగా వివరింపబడింది?

# దేవదూతల గురించి మనకు తెలిసిన “మూలాలు” ఏమిటి?

విశ్వమంతటిలో దేవదూతలందరు ఏకమైన, విదేహామైన, శాశ్వతమైన, నీతివంతమైన జీవులు (అని మనకు తెలుసు) దేవదూతలందరు “ అపరిమితమైన సహచర్యులు”గా (హెబ్రీ 12:22), దేవుడు మానవులను మరియు విశ్వములోని మూలవస్తువులను సృష్టించడానికి ముందు దేవునిచే దేవదూతలు సృజింపబడెను (యోబు 38:6,7) ఈ దేవుని యొక్క దేవదూతలు ( ఈ దేవదూత అనే పదమునకు అనువాదములో ఖచ్చితమైన అర్థము “ సమాచారమును తీసుకొనిపోయేది”) వీరు రెండు రకములు : కెరూబులు సంరక్షకులతో కలిసి ఉండెను (పోలీసుల వలె (ఆదికాండము 3:22-24)) సెరూపులు ఎక్కువగా ఆరాధనలో లీనమై ఉన్నవారు (యాజకులవలె (యెషయా 6:1-3)) అయినప్పటికి మన జ్ఞానము ఈ రెండు రకములైన దేవదూతల కంటే చాలా కొంచెమై ఉన్నది అని మనం అంగీకరించాలి.

ప్రపంచము సృష్టింపబడక ముందు, ఒక దేవదూత పాపము చేసెను మరియు 1/3 వంతు దేవదూతలు దేవునికి వ్యతిరేకముగా ఆయనను ఎదిరించి ఆ దేవదూతను అనుసరించెను (ప్రకటన 12:4) మిగిలిన 2/3 వంతు మంది దేవదూతలు విశ్వాసముగా ఉండెను. అయితే ఈ రోజున మంచికి మరియు చెడుకు మధ్య ఉన్న ముఖ్యమైన యుద్ధము దేవదూతలు వలన జరుగుతుంది. ఈ జగత్తులో ఉన్న మూడు వంతుల దేవదూతలు అందరు మన మీద ఏ విధమైన ప్రభావం చూపుతున్నాయో ఇక్కడ కొన్ని సత్యాలను చూద్దాము.

## మంచి దేవదూతలు

1) వారు రెండురకములు : కెరూబులు మరియు సెరూపులు.
2) వారి యొక్క అధికారము మరియు శక్తి వేరు వేరు : ఎ) వారిలో కొంత మంది అధికశక్తి గలవారు ప్రధాన దేవదూత మిఖామేలు వలె (యూదా 9) అయితే బి) వారిలో కొంతమంది తక్కువశక్తి గలవారు (దానియేలు 10:12-21).
3) వారు మనుషుల వంటి వారు కాదు ఎ) వారు మరణించరు (లూకా 20:36) బి) వారు ఒకే శరీరరూపాన్ని కలిగి ఉండరు (ఆదికాండము 18:2; యెషయా 6:1-3, హెబ్రీ 13:2) మరియు సి) వారు వివాహాము చేసుకోరు మరియు పిల్లలను కలిగి ఉండరు(మార్కు 12:26)
4) వారు దేవుని వలె ఉండరు ఎ) వారు ఆరాధనకు యోగ్యులు కాదు (ప్రకటన 19:10) మరియు బి) వారు సర్వవ్యాపకత్వము, సర్వశక్తిత్వము, సర్వజ్ఞానము కలిగినవారు కాదు.
5) వారు మానవుల యొక్క కార్యములలో జోక్యం చేసుకొనెను ఎ) దేవుడు మన జీవితంలో చేయుచున్న కార్యములవలె వారు మనలను సంరక్షించును మరియు సేవించు విధముగా

మనలను నడిపించును (దానియేలు 10:12,13; మత్తయి 18:10; అపోస్తలుల కార్యములు 12:7, 27:23, 24; హెబ్రీ 1:14) బి) ప్రజలు క్రీస్తునందు ఆసక్తి కలిగి ఉండి సరియైన ఫలితము పొందు విధముగా మనలను నడిపించును (లూకా 15:10) మరియు సి) మనము క్రీస్తులో ఎదుగుట మరియు మన యొక్క అనుభవాన్ని పరిశీలించును (1కొరింధీ 4:6; 1 తిమోతి 5:21; హెబ్రి 13:2)

## చెడ్డ దేవదూతలు

ఎ) మొదటి చెడ్డ దేవదూత (లూసీఫర్, సాతాను మరియు దెయ్యములు) 1) ఈయన అందరికంటే ఆదిక్యముగాను మరియు అతి సౌందర్యమైన దేవదూతగాను సృష్టింపబడెను (యెహేజ్కేలు 28:11-16) 3) ఇప్పుడు ఈయన మరియు దురాత్మలసైన్యం యొక్క ముఖ్య ఉద్దేశ్యము దేవునికి వ్యతిరేకముగా చేయడం, అసత్యమును మంచి దేవదూతలు, విశ్వాసులు మరియు నీతిమంతులపైన పలకడము (మత్తయి 4:1-11, 16:23: యోహాను 8:44, ఎఫెసీ 6:10-16)

4) దేవుడు మరియు ఆయన యందు నమ్మిక ఉంచిన విశ్వాసుల కంటే సాతాను తక్కువ స్థాయి కలిగినవాడు (యోబు 1:12; యోహాను 12:35, 17:15, యాకోబు 4:7; 1 పేతురు 5:8)

5) ఈ ప్రపంచము సాతాను యొక్క రాజ్యము మన పని, మరియు మన కుటుంబములు, జీవించుచున్న ప్రదేశములు (యోహాను 12:31, 2 కొరింధీ 4:4)

బి) మిగిలిన చెడ్డ దేవదూతలు (దెయ్యములు మరియు దురాత్మలు)

1) వారి సిద్ధాంతము వారి ప్రవర్తన విధముగా నడిపించును (1 తిమోతి 4:5)


2) వారి యొక్క పని దేవుని ఉద్దేశ్యమునకు వ్యతిరేకముగా మరియు సాతాను దెయ్యములను నడిపించు విధముగా (దానియేలు 10:10-14; ప్రకటన 16:13-16, ఎఫెసీ 6:11-12)

3) కొన్ని సార్లు వారు మానవ శరీరములను స్వాధీనం చేసుకొని ప్రజలు చెడ్డ పనులు చేయు విధముగా ప్రభావితం చేయును (మత్తయి 9:32, 33: 17:18)

4) ఖచ్చితముగా వారి ప్రభావం వీటిపై ఉండును (ఎ) క్రైస్తవులుగా ఉన్న వారి మీద బి) అన్ని పాపములను ఒప్పుకున్నవారి మీద (సి) ఎవరైతే దేవుని గురించి ఆలోచించుచు వారి యొక్క జీవితాన్ని ప్రార్ధన మరియు బైబిల్‌తో నింపి ఎక్కువ భక్తి కలిగి ఉన్నవారిని ప్రభావితం చేయును మరియు డి) దేవుడైన యేసు క్రీస్తు పేరున జీవించువారిని ఆయనను విడిచిపెట్టు విధముగా ఆజ్ఞాపించెను (పైన ఉన్న ఎ4ను చూడండి).

5) కొంత మంది దెయ్యములు పాతాళములో ఉన్నారు (లూకా 8:31; ప్రకటన 9:11) వారిలో కొంతమంది కడవరి గడియలలో విడుదలగును (ప్రకటన 9:1-11, 16:13,14) కాని వారు నిత్యము మండుతున్న అగ్ని గుండములోత్రోయబడును (మత్తయి 25 :41)

# దేవదూతలు గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




1) మంచి దేవదూతలు మరియు చెడ్డ దేవదూతల గురించి కొన్ని సత్యములను వ్రాయండి? వారి యొక్క సృష్టి, వారి యొక్క తప్పిదములు, వారి యొక్క ప్రస్తుతము పనులు మరియు వారి యొక్క భాగ్యము గురించి వివరించండి?

2) అర్హులైన క్రైస్తవులు మరియు దేవదూతలు ఎక్కువగా ఎటువంటి పనులు చేయడంలో శ్రద్ధ చూపించాలి మరియు ఎటువంటి పనులతో నిమగ్నమై ఉండాలి?

3) ప్రస్తుత రోజులలో సాతాను ఎక్కువగా తన యొక్క సమయమును ఎక్కడ గడపాలని అనుకుంటున్నాడు అని నీవు అనుకుంటున్నావు?

4) ఎటువంటి ప్రజలను సాతాను స్వాధీనపరచుకొనును మరియు సాతాను ప్రభావితం చేయును అని నీవు అనుమానిస్తున్నావు? వారు సాతాను నుండి దూరముగా ఏ విధముగా ఉండాలి అని నీవు సలహా ఇస్తావు?

# మానవుల గురించి మనకు సాధారణముగా ఏమి తెలుసు?

## సృష్టి

బైబిల్ మనకు తెలియపరచునది ఏమనగా "దేవుడు మానవుని ఆయన స్వరూపమందు సృజించెను, దేవుని యొక్క రూపములో స్త్రీ మరియు పురుషులను సృజించెను (ఆదికాండము 1:27) దేవుడు వారిని జంతువులుగా పిలువలేదు కాని, మానవులుగా పిలిచెను. ఆయన తరువాత పురుషుని మరియు స్త్రీ ని మాదిరిగా చేసెను దేవుడు వారికి శరీరాన్ని ఇచ్చెను (1 కొరింథీ 6:19) , వ్యక్తిగతముగా కొన్ని సార్లు ఆత్మ, మనస్సు మరియు హృదయము అని పిలిచెను (మత్తయి 22:37; హెబ్రీ 4:12) మరియు ఆత్మ (రోమా 8:16; 1థెస్సలోనికేయలకు 5:23)

## శరీరము

ఈ జీవితము లేదా మరియొక జీవితము వచ్చిన, మానవులు శరీరాన్ని కలిగి ఉంటారు (1కొరింథీ 15:42–44). మానవుని యొక్క మొదటి శరీరము శారీరకముగా తయారుచేసెను అని భూమి మీద కనుగొనెను (ఆదికాండము 2:7; 1కొరింథీ 15:47–49) ఇది తాత్కాలికమైన శరీరము దాని స్థానములో నిత్యము, ఆత్మపరమైన శరీరము కలిగిఉండాలి. మన యొక్క బాహ్య శరీరము గుడారము లేదా ఇల్లును పోలిఉండెను (2 కొరింథీ 5:6–8;2 పేతురు 1:13–15) ఇది మనలోని ఒక భాగము మరియు మనము ఇబ్బందులలో ఉన్నప్పుడు మనకు మనముగా వేరు చేయబడి ఉండాలి.

## ఆత్మ

గ్రీకు భాషలో ఆత్మ అను పదమును PSUCHE అని అందురు ఎట్లనగా సైకాలజీ మరియు సైకోథెరపీ అనే పదములను మనము కలిగిఉన్నామో దీనిని వ్యక్తిత్వముగా ఉపయోగిస్తారు. మానవుల వ్యక్తిత్వమును చూసినట్లయితే వివేకమును కలిగి ఉందురు. (మనము సామర్థ్యము కలిగి ఈ సమాచారాన్ని ఉపయోగించుకొనుట (రోమా 12:2) భావము (మత్తయి 22:37) మరియు తలంపు (సామర్థ్యవంతముగా నిర్ణయములు తీసుకొనుట (ద్వితియోపదేశకాండము 30:19)

## ప్రాణము


ప్రాణము అను పదము అనేక విషయములలో అనేక విధములుగా ఉపయోగిస్తారు. ఇక్కడ మనము ఉపయోగిస్తున్న విధానము మానవుల యొక్క నీతికి సంబంధించినది (తప్పు, ఒప్పులను సరియైన విధముగా ఆలోచించే సామర్థ్యము (రోమా 1:20;2:14,15) ఉద్దేశ్యము/ అదృష్టము ("నేను ఎవరు"? " నేను ఇక్కడ ఎందుకు ఉన్నాను" ? " నేను ఎక్కడికి వెళుతున్నాను"? " నేను ఏ

విధముగా ఉన్నాను"? " నేను భావము కలవాడనా"? అని నువ్వు సామర్ధ్యముగా అడగాలి (కీర్తనలు 73:16-24) మరియు సృజనాత్మకత (ఒకని జీవితంలో సందర్భమును మార్చుట మరియు నూతనముగా ఆలోచించుటకు గల సామర్ధ్యము (యెషయా 1:11-17))

## పరీక్ష, తప్పిపోవడం మరియు తీర్పు

దేవుడు మొదట మానవులకు పరీక్ష పెట్టెను (ఆదికాండము 2:1-17) వారు విధేయత కలిగి ఉన్నారో లేదో చూచుటకు. వారు పరీక్షలో విజయం పొందలేదు (ఆదికాండము 3:1-6). దానికి తీర్పు ఏమిటంటే వారు దుర్‌నీతి కారణముగా చనిపోయెను (ఆదికాండము 2:17, 3:19) అయితే దేవుని యొక్క తీర్పు మనిషిని ప్రభావితం చేయును. మానవుడు తన జీవితంలో కష్టపడి పనిచేయవలెను (ఆదికాండము 1:28, 2:15, 17-19) స్త్రీ పిల్లలకు జన్మనిచ్చునప్పుడు ప్రసవవేదన పొందవలెను మరియు మిగిలిన జీవితంలో భర్తకు సహాకారంగా ఉండవలెను. మానవుడు తప్పిపోవుట కారణంగా అతనికి మాత్రమే కాకుండా ప్రతి ఒక మనిషికి శాపం పొందెను కాని సృష్టి అంతా మంచిగా సృజింపబడెను. (రోమా 8:20-22)

# మానవుల గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




1) మొదటిగా సృష్టింపబడిన మానవుల గురించి వివరించండి? మనము దేవుని యొక్క ప్రతిరూపములు అని చెప్పుకొనునప్పుడు పురుషుడు మరియు స్త్రీలలో ప్రదానమైన వాటిని మరియు పనికిరాని వాటిని గురించి వివరించండి? చూచుటకు ఒకే విధముగా ఉండు గుణములను మరియు వేరైన గుణములను వివరించండి?

2) దేవుడు మానవునికి ఏ విధమైన పరిక్షను పెట్టెను? మానవుని యొక్క తప్పిదములు ఏమిటి? దేవుని యొక్క తీర్పు ఏమిటి?

3) దేవుడు స్త్రీ మరియు పురుషులను వేరుగా ఎందుకు సృష్టించెను అని నీవు అనుకుంటున్నావు? దేవుడు వారికి వేరు వేరు తీర్పులను ఎందుకు ఇచ్చెను అని నీవు అనుకుంటున్నావు?

4) చేసిన తప్పిదము కారణంగా భార్యలు భర్తలకు విధేయులై ఉండాలి అనేది ఆజ్ఞా (ఎఫెసీ 5:21-24 మరియు ఆదికాండము 3:16ను చూడండి). ఆదాము మరియు హోవ్వ విధేయులై పాపము చేయకుండా ఉండి ఉంటే ఇటువంటి ఆజ్ఞను మనము పొందేవారమా?

# సాదారణముగా మనకు పాపము గురించి ఏమి తెలుసు

ఈ సిద్ధాంతములో లేదా పాఠములో పాపము గురించి మనము చదివి పరిశీలన చేసినట్లయితే మూడు ప్రశ్నలకు జవాబులను ఇవ్వగలము. ఇక్కడ కొన్ని ప్రశ్నలు మరియు జవాబులు ఇవ్వబడినవి.

## పాపము అనగా ఏమిటి?

పాపము అనేది మంచికి వ్యతిరేకమైనది. నాకు మంచి భుజము కలదు మరియు చెడు భుజము కలదు అని చెప్పవచ్చు. మంచి భుజము కలిగినప్పటికిని ఎక్కడో ఒక చోట చెడు అనేది కలిగి ఉంటుంది. అయితే నేను చెడు భుజము కలిగి ఉన్నానని చెప్పినట్లయితే, చెడ్డ మార్గాలవైపు నా భుజము ఉన్నది అని అర్థము. విరిగిన భుజమును మనము కలిగి ఉండలేదు కాని చెడు మరియు మంచి భుజమును కలిగిఉందుము అయితే ఇది పాపముతో కూడినది. ఇప్పటి వరకు మంచికి నిర్వచనము దేవుడు, పాపము వ్యత్యాసమైనప్పటికిని, మంచి దేవునిచే నిర్వచింపబడింది. పాపము దేవుని యొక్క స్వభావమునకు విరుద్దమైనది అని తేలికగా చెప్పబడింది. దేవుని యొక్క మంచితనమును గెలుచుట లేదా తప్పులను గుర్తించుట (రోమా 3:2) లేదా దేవుని యొక్క ధర్మశాస్త్రమును అతిక్రమించుట (యాకోబు 2:8-11).

## పాపము ఎక్కడి నుండి వచ్చినది?

1) పాపము భూలోకమునకు రావడానికి దేవుడు అనుమతి ఇచ్చెనని మనము గుర్తించాము అయినప్పటికిని అది నిందవలె కనిపిస్తుంది, ఇది సత్యము సాతానుకే అనుకూలముగా ఉండెనని దేవుడు ఆలోచించెను.

2) పాపము యొక్క మొదటి గుణము దేవదూతలో కనుగొనబడింది - తనే లూసీఫర్ అనే దేవదూత తనే దెయ్యము మరియు సాతాను అని పిలువబడుచుండెను.(యెహెజ్కేలు 28:15).

3) తరువాత ఎవరైతే 1/3 వంతు మంది దేవదూతలు లూసీఫర్‌ను అనుసరించెనో వారి వద్ద కనుగొనబడెను (ప్రకటన 12:14)

4) తరువాత భూలోకములో ఏదేను వనములో, మానవుడు సృజింపబడెను సాతాను ద్వారా స్త్రీ శోదింపబడెను మరియు స్త్రీ ద్వారా పురుషుడు శోదింపబడెను. తారువాత పాపము వారిలో కనుగొనెను (ఆదికాండము 3:1-7).

5) చివరిగా పాపము ఆదాము యొక్క పిల్లలలో కనుగొనబడెను (ఆదికాండము 4:3-15) మరియు ప్రపంచంలో ఉన్న మనుషులందరిలో పాపము కనుగొనడం జరిగింది.

## ప్రజలు పాపముతో నిండియుండులాగున ఏమి చేసెను?


సాదారణముగా ప్రజలు పాపముతో నిండియుండుట 3 విధములుగా వర్ణింపవచ్చు. ఈ విషయములలో దేవుడు ప్రజలను దూరముగా ఉంచెను.

**1. మోపబడిన పాపము :** ఈ పాపము ఆదాము నుండి మనుష్యులలో ప్రతి ఒకరికి మోపబడింది లేదా పంపబడింది (రోమా 5:12) ఇది పాపముతో సహవాసము చేసెను. ఎందుకనగా ఒక (దేవములో) ఉండు ప్రజలలాగున దేశము చేసిన విధముగా మనకు కూడా పాపము సంభవించును. ఈ పాపము సాధారణంగా మనము ఏమి చేసామో అని కాదు కాని అక్కడ ఉన్న అందరికి సంభవిస్తుంది. అయితే ఇదే మోపబడిన పాపము.

**2. సహజమైన పాపము :** పదే పదే మనము ఎక్కువ సార్లు చేయు పాపము సహజమైన పాపముగా పిలువబడును. ఇది దేవుని యొక్క స్వభావమునకు వ్యతిరేకము మరియు సహజంగా పీడింపబడే పనులు చేయుట మన సామర్ధ్యమును వంచు విధముగా చేయుట. ఇది మన తల్లిదండ్రుల నుండి వచ్చినది. మన బాహ్యాశరీరము వలె (రోమా 1:18, 3:20, 2 కొరింధీ 4:4; ఎఫెసీ 4:18) మనము కావాలని చేసినది లేదా తల్లిదండ్రుల నుండి వచ్చినది అని చెప్పలేము, కాని పూర్వికులనుండి వచ్చిన లేదా ప్రభావితం చేయబడిన పాపము – మన నుండి ఆదాము వరకు ఇది మార్గము.

**3. వ్యక్తిగత పాపము:** ఈ పాపమును మనము ఎవరికి వారుగా వ్యక్తిగతముగా చేస్తాము. ఇది మనకు చాలా ప్రీతిగా ఉండును (రోమా 3:23,6:23, యోహాను 1:8-10) దేవుని సహవాసము నుండి తప్పిపోయినప్పుడు మరియు మనము వ్యక్తిగతముగా చేసిన పనులకు ప్రతిఫలముగా ఈ పాపము మనకు నేరుగా సంభవించును.

# పాపమును గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




1) పాపము గురించి ఇవ్వబడిన అన్ని నిర్వచనములలో ఏది ఉత్తమమైనది? ఈ నిర్వచనముల గురించి నీవు ఏ విధముగా యోచిస్తున్నావు? (ఎ) "తన మేలునే చూచుకోవడం" (బి) దేవుని యొక్క నిర్ణయమునుండి తప్పిపోవుట (సి) చెడు నిర్ణయములను తీసుకొనుట?

2) పాపము ఎక్కడ ప్రారంభమాయెను? పాపము చేయుట ఎందుకు సాధ్యమాయెను? మొదట ఎవరు పాపము చేసెను? తరువాత ఎవరు పాపము చేసెను?

3) మోపబడిన పాపము, సహజమైన పాపము మరియు వ్యక్తిగత పాపముల గురించి వివరించి వాటికి కారణములను వ్రాయండి?

4) నీ యొక్క జీవితంలో వ్యక్తిగత పాపములపై పోరాడుటకు సరియైన మార్గములు ఏవి?

## సాధారణముగా రక్షణ గురించి మనకు ఏమి తెలుసు?

రక్షింపబడిన క్రమముగా (మన పాపమునకు ఫలితముగా తప్పించబడ్డాము) యేసు క్రీస్తును మన సొంత రక్షకునిగా అంగీకరించవలసిన అవసరము మనకు ఉన్నది. దేవుని నుండి పాపము మనలను వేరుచేస్తుంది. మనలను పరలోకమునకు వెలుపల ఉంచుచున్నది, మరియు ముఖ్యముగా ఆయనతో ఎటువంటి సంబంధం లేకుండా ఉంచుటకు, బైబిల్ చెప్పిన ప్రకారము అందరు పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. (రోమా 3:23) దేవునితో సహవాసము కలిగి ఉండడానికి, ఒక వ్యక్తి అవసరాలను పొందడానికి దేవుడు ముందుగానే ఆలోచన చేసి క్రీస్తు మరణము ద్వారా చెల్లించెను మీరు గృహమును తాకట్టు పెట్టిన విధముగా దేవుడు కూడా అదే విధముగా కుమారుని బలిఅర్పించెను. ఇంటి వాయిదాలను కట్టడం ఆపడానికి ముందు నీవు ఈ బహుమానములను పొందుదువు. రక్షణ కొరకు దేవుని యొక్క బహుమానాన్ని పొందుకోవడానికి ప్రార్ధనను ఖచ్చితముగా చేసుకోవాలి.

ప్రియమైన దేవుడా నా పాపములను నేను ఒప్పుకొనుచున్నాను. బైబిల్ చెప్పుచున్న విధముగా యేసు ప్రారంభ దేవుడని నా పాపముల కొరకు సిలువలో మరణించాడని నాకు అర్ధమాయెను. ఆయనను నా సొంత రక్షకునిగా మరియు వ్యక్తిగత దేవునిగా ఇప్పుడే నా జీవితంలోనికి ఆహ్వానిస్తున్నాను. నా జీవితంలోనికి వచ్చినందుకు వందనములు (యోహాను 1:12, 5:24; 1 యోహాను 5:13 చూడండి).

సిలువలో దేవుడైన కుమారుడు ఏమైతే చేసెనో ఆ విధముగా చేయకపోతే రక్షణ సాధ్యమా? ఈ ప్రశ్నకు జవాబుగా బైబిల్‌లో ఐదు ముఖ్యమైన పదములు కలవు. సులువైన పదములతో వీటిని నిర్వచించి ఒక క్రమములో వర్ణించవచ్చు. గ్రంధములోని భాగమును ఇక్కడ మనము కనుగొన్నాము దానిని వివరించవచ్చు.

ఈ చిత్రములో రక్షణ మొక్క ఐదు మూలలను వర్ణిస్తూ సిలువను గీయండి. సిలువకు పై భాగములో "దేవుడు" అని వ్రాయండి, ఎడమవైపున "మానవుడు" అని వ్రాయండి మరియు కుడివైపున "పాపము" అని వ్రాయండి ఇప్పుడు సిలువకు మరియు దేవునికి మధ్య "ప్రాయశ్చిత్తము" అని వ్రాయండి. సిలువకు మరియు మానవునికి మధ్య "సమాధానము" అని వ్రాయండి. సిలువకు మరియు పాపమునకు మధ్య "విమోచన" అని వ్రాయండి. సిలువకు క్రింది భాగములో "బదులుగా ఉండుట" మరియు "విముక్తి" అని వ్రాయండి.

**1) ప్రాయశ్చిత్తము:** అనగా అర్ధము "తృప్తిపొందుట" (1యోహాను 2:2) మన పాపముల కొరకు క్రీస్తు సిలువలో పూర్తిగా చెల్లించిన దాని కొరకై ఎవరైతే ప్రాయశ్చిత్తం పొందెనో దాని కొరకై యేసు తృప్తిచెందెను. ఇది పాత నిబంధన గ్రంధములో విభిన్నమైన విధముగా ఉండెను. దేవుడు ఎల్లప్పుడు తన రక్తమును దారబోసెను కాని కేవలం సిలువలో ఆయన పూర్తిగా తగిన త్యాగము చేసెను


**2) సమాదానము :** అనగా అర్ధము "మార్పు" ఇది మనలను దేవుని వద్దకు తీసుకొనిపోయి ఆయనతో సంబంధం కలిగి ఉండు విధముగా చేయును. (2 కొరింధీ 5:19).

**3) విమోచన:** అనగా అర్ధము "చెల్లించడం" లేదా "స్వాదీనం చేసుకోవడం" (మత్తయి 20:28; గలతి 3:13; 2 పేతురు 2:1) ఎప్పుడు మనము క్రీస్తుని అంగీకరిస్తామో అప్పుడు మన పాపములు తొలగిపోతాయి మనము పాపము అను భానిసత్వం నుండి దేవుని ద్వారా ఎన్నుకొనబడుదుము.

**4) బదులుగా ఉండుట :** సత్యం ఏమిటంటే క్రీస్తు మన పరిస్థితిని చూచినప్పుడు మనకు బదులుగా ఆయన సిలువలో మరణించెను (మత్తయి 20:28; 2 కొరింధీ 5:21).

**5) విముక్తి:** దేవుని చూపు ద్వారా మనము మంచి వారమా లేదా నీతిమంతులమా ఆయన తెలియజేయును (రోమా 3:23-26).

# రక్షణ గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




1) రక్షణ కొరకు బైబిల్‌లో ఇవ్వబడిన విభిన్నమైన ఐదు మూలముల గురించి వివరించండి? బైబిల్‌లోని వచనముల ద్వారా ఈ యొక్క కష్టమైన పదములను సులువుగా గుర్తుంచుకొనడానికి మనము రోజు ఉపయోగించే పదములను కనుగొనండి?

2) మన అందరి పాపముల కొరకు యేసు క్రీస్తు సిలువలో ఏమి చెల్లించెను? క్రీస్తుని నీ యొక్క రక్షకునిగా అంగీకరించినప్పుడు ఆయన మన కొరకు చెల్లించినది నీ మీద ఏ విధముగా ప్రభావం చూపెను? నీవు పాపములు చేసిన వాటికి లేదా సాతానును ఆరాధించినవాటికి గాను మరియు నీవు చేయదలచిన, అదేవిధముగా చేసిన పాపములన్నింటికిని సిలువ మీద దేవుడు ప్రాణములను అర్పించెనా?

3) పాత నిబంధన గ్రంథములో విశ్వాసుల యొక్క పాపముల కొరకు సిలువలో ప్రాణమును అర్పించెనా? వారు మరణించినప్పటికి వారి పాపముల కొరకు అర్పింపబడలేదు. వారి యొక్క పాపముల కొరకు అర్పింపబడలేకపోతే వారు ఎప్పటికిని పరలోకమునకు వెళ్ళలేరా? లేకపోతే, వారు ఎక్కడికి వెళతారు?

## సాధారణముగా మందిరము గురించి మనకు ఏమి తెలుసు?

## మందిరము యొక్క నిర్వచనం

ఆదాము పాపము చేసినప్పటి నుండి, దేవుడు ప్రజలను తిరిగి వెనుకకు ఆయన వద్దకు పిలుచు విధానమును ప్రారంభించెను. క్రీ.పూ 2000 సం॥ అబ్రహాము సంతతి వారిని ఈ ప్రపంచమును అంతటిని దేవుడు సృష్టించెను. ఆ ప్రజలు ఇశ్రాయేలీయులు, యూదులు లేదా హెబ్రీయులు.


క్రీస్తు మరణించిన తరువాత, దేవుడు ప్రారంభములో పిలిచిన పురుషులు మరియు స్త్రీలు ప్రతి దేశములో ఉన్న వారందరిని మనము మందిరము అను పాఠములో తెలుసుకుంటాము. మందిరము అను పదమునకు అర్ధము "సమూహము" లేదా "సంఘము" దేవుడు మరణించినప్పటి నుండి ఇప్పటి వరకు ఎవరైతే యేసు క్రీస్తు ప్రభువును దేవుని కుమారునిగా అంగీకరించి, నమ్మకమైన విశ్వాసుల సమూహముగా ఉండునో అదే మందిరము. (లేదా ముఖ్యముగా, అపోస్తలుల కార్యములు 2లో ఇప్పటి వరకు చెప్పినది) ఇది 2000 సం॥ల నుండి ఉన్నది.

## మందిరము యొక్క నియమము లేదా క్రమము

క్రీస్తు ద్వారా నిర్వహింపబడిన 2 చారిత్రాత్మకమైన విషయాలను నేర్చుకోవడం, క్రొత్త నిబంధన విశ్వాసుల ద్వారా అలవరచుకోబడిన వాటిని క్రైస్తవులందరు నియమము లేదా క్రమముగా పిలుచును. అవేవనగా 1) బాప్తిస్మము, శరీరమును నీటిలో ముంచుట ద్వారా క్రైస్తవులుగా మారుట (అపోస్తలుల కార్యములు 8:36) మరియు (2) దేవుని యొక్క భోజనము (కొన్నిసార్లు దీనిని సహవాసము లేదా స్తోత్రము అని పిలుస్తారు) క్రీస్తు యొక్క శరీరిరమును మరియు రక్తమును గుర్తుచేసుకుంటూ కొద్దిగా రొట్టెను తిని ద్రాక్షారసమును త్రాగుట వేరు వేరు సమూహాలు కొన్ని విధములుగా వీటిని తినుట ఆచరించును, కాని అందరు క్రీస్తు యొక్క శరీరమును మరియు రక్తమును వారి కొరకు త్యాగము చేసెను అని అంగీకరించును.

| దేవుడైన యేసుక్రీస్తు ఈ విధముగా ఉండును | విశ్వాసులు ఈ విధముగా ఉండును. |
|---|---|
| ఎ. ప్రధాన యాజకుడు (హెబ్రీ 8:1) | ఎ) మనిషే యాజకుడు (1 పేతురు 2:9) |
| బి. మూల రాయి (1 పేతురు 2:5-8) | బి) నిర్మాణ రాయి (1 పేతురు 2:5-8) |
| సి. క్రొత్త ఆదాము (1 కొరింధీ 5:45) | సి) క్రొత్తగా లేచుట (2 కొరింధీ 5:17) |
| డి. పెండ్లి కమారుడు (ఎఫెసీ 5:25-27) | డి) పెండ్లి కుమార్తె (ఎఫీసీ 5:25-27) |
| ఎఫ్. ద్రాక్షాతోట (యోహాను 15) | ఎఫ్) కొమ్మలు (యోహాను 15) |
| జి. శిరస్సు (కొలస్సి 1:18) | జి. శిరస్సు (కొలస్సి 1:18) |

# మందిరము గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




**నిర్వచనము**

✝ ______

______ సంవత్సరములు ______ సంవత్సరములు

______

______

**నియమములు/సంస్కారములు**

A. ______ = ______

B. ______ = ______

**పరిచర్య**

| దేవుడైన యేసుక్రీస్తు ఈ విధముగా ఉండును | విశ్వాసులు ఈ విధముగా ఉండును |
|---|---|
| A. ______ | A. ______ |
| B. ______ | B. ______ |
| C. ______ | C. ______ |
| D. ______ | D. ______ |
| E. ______ | E. ______ |
| F. ______ | F. ______ |
| G. ______ | G. ______ |

1) మందిరము యొక్క నిర్వచనమును వ్రాయండి? మందిరములో ఎవరు ఉండాలి మరియు ఏ విధముగా ఉండాలి అనేది మీ ఆలోచనల ప్రకారము వ్రాయండి?

2) నియమము లేదా క్రమము అనగా నేమి? ఈ పనుల యొక్క భావనలు ఏమిటి? క్రైస్తవులందరు ఎక్కడ సమావేశమవుతారు? ఒక వ్యక్తి దేవుని యొక్క ఆరాధనలో పాలుపంచుకొనకపోతే దేవుని యొక్క మందిరములో సభ్యునిగా ఉండకూడదా? ఒక వ్యక్తి ఆరాధనలో పాలుపొందక పోతే లేదా బాప్తీస్మము తీసుకొనకపోతే మతాచారము నడిపించువాడిగా ఉండవచ్చునా?

3) బైబిల్ ప్రకారము క్రీస్తు పరిచర్య చేయువారు మరియు మందిరము యొక్క వివరణలను వివరించండి? ఉదాహరణ క్రీస్తు ( ద్రాక్షాతోట విశ్వాసులు దాని కొమ్మలు ఆవిధముగా ప్రతిదానిని వివరించుము?

# <u>సాధారణముగా బైబిలు గురించి మనకు ఏమి తెలుసు?</u>

సాధారణముగా 5 పదములు బైబిల్ గురించి వర్ణిస్తున్నాయి మొదటిగా బైబిల్‌లోని ఈ పదముల యొక్క నిర్వచనములను మరియు వచనములను క్రమ పద్ధతిలో తెలుసుకుందాము. (3వది మినహాయించి ఏదైతే చారిత్రాత్మకమైనదో).

**<u>1. ప్రకటన :</u>** దేవుడు ఆయన గురించి మరియు ఆయన ప్రపంచమును చూచు విదము గురించి ప్రకటించెను (రోమా 1:18-20).

**<u>2. ప్రేరణ :</u>** దేవుడు పర్యావేక్షించు విదానమును, మానవులైన గ్రంథకర్తల ద్వారా ఎటువంటి తప్పులు లేకుండా వారి సొంత పదములలో ఆయన వర్తమానమును వ్రాయించెను. (అదే ఆయన ప్రకటన) (2 తిమోతి 3:16).

**<u>3. పండిత సమ్మతి :</u>** దేవుడు బైబిల్‌లో సరియైన పుస్తకములను ఎంచుకొను విధముగా ప్రజలను నడిపించెను.

**<u>4. వెలుగు :</u>** దేవుడు ఆయన దృష్టి ప్రకారము ప్రజలు కూడా అన్ని విషయములను చూచులాగున ఇచ్చెను (1 కొరింధీ 2:10-6)

**<u>5. వివరము :</u>** గ్రంథకర్త మనసులో ఏమైతే ఉన్నదో, దానిని ఆయన ఎప్పుడైతే వ్రాసెనో అది బొమ్మ రూపంలో వచ్చుట (2 పేతురు 1:20)

ప్రకటన దేవుడు వనములో ఆదాముతో మాట్లాడుతున్నప్పుడు ప్రారంభంలో దేవునికి ఆదాముకు మధ్య ఒక ఒప్పందం జరిగెను. నోవహు ఓడను తయారు చేయడానికి ఒక ప్రకటన ఇచ్చెను. దేవుడు అబ్రహాముతో కనానుకు వెళ్ళమని చెప్పెను. దేవదూతలు ఆకాశమునకు నిచ్చెన మీద ఎక్కుచున్న సందర్భమున యాకోబు చూచెను ఈ ఉదాహరణలన్నియు దేవుని ప్రకటన అయితే వారిలో కొంతమంది దేవునిని చూసి ప్రభావితమాయెను. దేవుడు ఒక మనుష్యునికి ఒక ప్రకటన ఇచ్చి ఆయన గ్రంథమును తప్పులేకుండా వ్రాయు విధాముగా నడిపించెను. మోషే నుండి క్రీ.పూ 1500 కాలం వరకు ప్రభావితంగా తెలియపరచడానికి ప్రకటన ద్వారా వ్రాయించెను. క్రీ.శ మొదటి శతాబ్దం చివరి వరకు దానిని వ్రాయించెను.


చారిత్రాత్మకంగా ప్రజలు, దేవుడు ఏ పుస్తకములను ప్రభావితపరచెనో ఆ పుస్తకాలపైన ప్రజలు నిర్ణియం తీసుకోవాలి. ఈ పుస్తకాలన్నింటిని బైబిల్‌లోనికి సమకూర్చెను. దీనినే పండిత

సమ్మతి అని పిలుస్తారు లేదా అధికారకమైన/ ప్రామాణికమైన పవిత్ర గ్రంథమును వాక్యరూపంలో పొందుపరచుట అంటారు. చాలా పరీక్షలను పండిత సమ్మతిలో వినియోగించారు. క్రొత్త నిబంధన ప్రకారం నియమానుగుణ పుస్తకములు (ఎ) అపోస్తలుచే వ్రాయబడినది బి) దేవుని అంతర్యమునుండి తేబడినవి సి) మిగిలిన బైబిల్ ఏకరీతిగా ఆలోచింపబడినవి మరియు డి) విశ్వాసుల చేత ప్రస్తుతం వాడుబడుచున్నవి.

దేవుని చేత వ్రాయబడిన ప్రకటనలు మనము అర్ధము చేసుకోవడానికి ప్రయత్నించినట్లయితే చిన్నతనం నుండి మనము చూస్తున్న విషయాలు మానసికంగా స్థిరపరచబడినవి, మన సంప్రదాయాలు, మరియు మన యొక్క విలువలు సమీపించును. రంగులు వేయబడిన జత అద్దాల ద్వారా చూచు విధముగా ఉండును. అయితే దేవుని చేత వ్రాయబడిన పదమును అర్థము చేసుకోవాలి, మనకు ఈ అద్దముల యొక్క అవసరం ఉంది. (ఆయన దృష్టి, ఆయన దర్శనం ప్రకారము) దేవుడు ఇచ్చిన దేవుని దృష్టి ప్రకారము దేవుని యొక్క వెలుగు.

కాని దేవుడు మనకు వెలుగా ఉండెను, మనము పరస్పరము మన సాంస్కృతులవైపు, మన సొంత భావనల వైపు వెనుకకు జరుగుతున్నాము అని అర్థం చేసుకొని ఈ యొక్క పుస్తకమును వ్రాయుటకు మనకు సహాయపడెను దీనినే మనము విరణ అని పిలుస్తాము.

# బైబిల్ గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




1) బైబిల్ చెప్పుచున్న నాలుగు పదములను బైబిల్‌లో చూపించి వచనములతో వాటిని వివరించండి? బైబిల్‌లో రక్షణ గురించి ఇవ్వబడిన ఐదవ పదమును గురించి వివరించండి? ఈ పదములకు సులువుగా అర్ధమయ్యే విదముగా నిర్వచనములను ఇవ్వండి?

2) ఈ పదములను చరిత్రాత్మకంగా వివరించండి (ఎ) ప్రకటన చేయడం ఎప్పుడు ప్రారంభమాయెను? బి) ఇది ఇప్పటికి జరుగుచున్నదా? సి) ఇది ఎప్పుడు ఆపబడును లేదా ఎప్పుడు ఆపబడింది? ఈ మూడు ప్రశ్నలకు వేరే నాలుగు పదములలో జవాబులు వ్రాయండి?

3) దేవుడు ఆయన యొక్క సత్యములను మనతో వ్రాతపూర్వకముగా మాట్లాడుటనే ఎందుకు ఎంచుకొనెను?

4) దేవుడు మానవులను ఎందుకు ఉపయోగించెను? ఆయన యొక్క 10 ఆజ్ఞలను ప్రకటించుటకు దేవుడు ఈ విధానము ఎందుకు ఎన్నుకొనెను?

5) వెలుగు మరియు వివరణల మధ్య తేడాలను వ్రాయండి? మనము వెలుగు కలిగి ఉన్నట్లయితే ఎందుకు? వివరణ కూడా ఇవ్వండి?

## సాధారణముగా పవిత్రత గురించి మనకు ఏమి తెలుసు?

పవిత్రత అనగా అర్థము ఏది తప్పు అనే దానినుండి ప్రత్యేకింపబడుట ఇది మొదట "సెయింట్" లేదా "పరిశుద్ధమైన" అనే పదము నుండి అనువదింపబడింది మనము పాపముతో నిండియున్నప్పుడు దేవుడు తనకు తానుగా మనలను నియమించెను. బైబిల్‌లో పవిత్రత గురించి మూడు రకములుగా వివరింపబడింది.

మొదటిగా యేసుక్రీస్తు ప్రభువును మన సొంత రక్షకునిగా దేవునిగా అంగీకరించాలి. తరువాత దేవుడు మనలను ఆయనలో ఒక భాగముగా చేసుకొనును మనము మారాము అని మనము భావించకపోవచ్చు, కాని దేవుడు మనలను నాటక రీతిలో మార్చుటకు ముందుగా మనము స్థిరముగా ఉండవలెను. ఉదాహరణకు మనము ఒక క్రొత్త కోర్సులో నమోదుచేయబడ్డాము, కాని వాస్తవానికి ఆ యొక్క పాఠముల గురించి మనకు తెలియదు. నిజానికి ఆ క్రొత్త కోర్సు వల్ల మన యొక్క విజ్ఞానము పెరగకపోవచ్చు కాని మిగిలిన ప్రపంచంలో మన యొక్క విజ్ఞానము అనేది ఒక భాగము మనము ఒక క్రొత్త సమూహములో సభ్యులము అవుతాము. అదే విధానంలో మనము ఎప్పుడైతే క్రీస్తుని అంగీకరిస్తామో, దేవునిలో ఒక భాగముగా ఉంటాము. దీనినే స్థిరమైన పవిత్రత అని పిలుస్తారు (1కొరింథీ 6:11)

మనము క్రీస్తులో ఇంకా ఎక్కువగా కొనసాగింపబడే విధముగా అనుభవజ్ఞులుగా మన యొక్క జీవితమును మార్చుకోవాలి. ఏ విధముగా అంటే మనము ఒక క్రొత్త పాఠమును నేర్చుకోవడం ప్రారంభించడానికి నమోదుచేయబడతాము. దానిని ఒక భాగముగా చేసుకుంటూ క్రమముగా అనుభవమును పొందుతాము, జ్ఞానము కలిగి దేవునిని మన యొక్క జీవితాలలో ఒక భాగముగా కొనసాగించాలి. దీనిని అనుభవజ్ఞమైన పవిత్రత అని పిలుస్తాము. (1 పేతురు 1:13-16).


మనం జీవించి ఉన్నంతకాలం, మన సహాజ శరీరము చేత ఉపద్రవింపబడుతాము. అయినప్పటికిని, తుదకు మనం మరణిస్తాము, మనము పూర్తి పరిశుద్ధతలో ఒక భాగముగా ఉందుము. అది మన యొక్క కోర్సును మొత్తం పూర్తి చేయువిధముగా దీనినే కడపటి పవిత్రత అని పిలుస్తారు (1యోహాను 3:1-3)

ఆ సమయంలో మన స్థిరమైన పవిత్రత (మన రక్షణ) పరిశుద్ధాత్మ మన కొరకు 4 పనులు చేసెను. దీనిని మనము చిన్న పదము " మనిబాము"గా గుర్తుంచుకుందాము 1) పరిశుద్ధాత్మ మనలను మరల పుట్టించును. (తీతుకు 3:5) - మనకు క్రొత్త జీవితాన్ని ఇచ్చును (2) ఆయన

మనలో నివసించును (1కొరింధీ 6:19)– మనతో కలిసి జీవించుటకు భిన్నమైన మార్గములో వచ్చును. 3) మనకు బాప్తీస్మము ఇచ్చును (1కొరింధీ 12:13) – ఇది నీటితో చేయబడిన బాప్తీస్మము కాదు. మనము రక్షింపబడిన సమయంలో, క్రైస్తవ విశ్వాసులైన అందరి శరీరము మందిర సముదాయములో ఉన్న సభ్యులందరు పరిశుద్ధాత్మతో నిమగ్నమై ఉన్నారని గుర్తించుట 4) ఆయన మకు ముద్రవేయును (ఎఫెసీ 4:30) మనము పరలోకమునకు చేరువరకు చెడిపోకుండా ఉండులాగున.

మనం క్రీస్తులో ఎదుగుతున్నప్పుడు, “అనుభవజ్ఞమైన పవిత్రత”ను గుర్తిస్తాము. చావి కలిగిన ఒక వస్తువు పరిశుద్ధాత్మతో నింపబడుతుంది. (ఎఫెసీ 5:18) కాని అది “ మనిబాము” వలె లేకపోతే నింపబడిన పరిశుద్ధాత్మను కోల్పోతాము. అయితే ఇక్కడ మనము ఏమి చేయాలి మరియు ఏమి కాపాడుకోవాలి చూద్దాము (ఎ) నీ పాపములను ఒప్పుకొనాలి – దేవునిని నీ మనస్సులోనికి తీసుకొని వచ్చి, వాస్తవముగా నీ తప్పులను అంగీకరించాలి – (1 యోహాను 1:9) మరియు బి) నువ్వు ఎన్ని సార్లు తప్పిపోయావు అనేది సమస్య కాదు క్రీస్తులో నీవు కొనసాగాలి (గలతి 2:20) అదేవిధముగా (ఎ) పరిశుద్ధాత్మను భాదపెట్టకూడదు (ఎఫెసీ 4:30) నీవు చేయకూడని పనులు చేసి (బి) పరిశుద్ధాత్మను అణచిపెట్టకూడదు (1థెస్సలోని కెయలకు 5:19) నీవు చేయవలసిన పనులను చేయకుండా ఉండి, మరియు సి) పరిశుద్ధాత్మను నీవు శాసించకూడదు (గలతి 4:9–11) దేవుని యొక్క మాటలకు ప్రతిగా నియమాలను, శాసనాలను మరియు సంప్రదాయాలను చేయకూడదు.

# పవిత్రత గురించి మనకు తెలిసిన "మూలాలు" ఏమిటి?




1) పవిత్రత గురించి బైబిల్‌లో ఇవ్వబడిన మూడు ముఖ్యమైన విషయాలను వివరించండి?

2) మనలను తక్షణమే రక్షించుటకు పరిశుద్ధాత్మ చేయు 4 కార్యములను వ్రాయండి – వేటినైతే నీవు పొందలేదో, వేటినైతే నీవు కోల్పోలేదో వాటిని వ్రాయండి?

3) నీవు రక్షణ పొంది తప్పిపోయిన తరువాత పరిశుద్ధాత్మ చేయు కార్యములను వ్రాయండి? నీవు తిరిగి రక్షణపొందుటకు ఏమి చేయవలెను? దానిని కాపాడకొనుటకు నీవు చేయవలసిన పనులు ఏమిటి?

4) పరిశుద్ధాత్మ చేత నింపబడిన తరువాత ద్రాక్షారసమును త్రాగుట గురించి బైబిల్‌లో ఏ విధముగా చెప్పబడింది (ఎఫెసీ 5:18)?

5) నీ యొక్క పాపములన్నింటిని అంగీకరించుట సాధ్యమా? లేనిచో ఎటువంటి పాపములను నీవు అంగీకరిస్తావు?

6) మన జీవితాలలో పరిశుద్ధాత్మ చేత చేయబడు క్రైస్తవ ఆచారమైన పనులు కొన్నింటిని వ్రాయండి? (ఉదాహరణకు క్రిస్మస్, సండేస్కూల్ వంటివి)

# <u>సంబంధిత భావనలు</u>

**మా యొక్క ఉద్దేశ్యము**

ప్రజలు దేవునితో సంబంధం కలిగి క్రమ బద్దమైన భావనలు ఇచ్చుచు, స్త్రీ మరియు పురుషులు ప్రేరేపిత సూచనలు కలిగి ఉండడానికిన ఈ పుస్తకం ప్రస్తుత జీవితంలో దేవునికి ప్రజలకు మధ్య ఉపయోగపడుతుంది.

మన మందిరములో ఉన్న క్రైస్తవులైన వైద్యులు, మెకానిక్‌లను, గృహిణులను, బంధువులను, న్యాయవాదులను, ప్లంబర్‌లను, వ్యాపారులను మొ॥ వారు మరియు ప్రభావితంగా మాట్లాడే వ్యక్తులను మనం చూస్తూ ఉంటాము.

ఇటువంటి ప్రజలు సాధారణంగా తమ వృత్తిని విడిచి బైబిల్ కాలేజికి వెళ్ళి తమ సమయాన్ని గడపలేరు మన ఉద్దేశ్యం ఉత్తమమైన ఉపదేశమును వారికి బోధించడం వారు ఎక్కడ ఉన్న కుటుంబికులు మరియు ప్రజలకు భోదించాలి.

**మా యొక్క పరిచర్యలు:**

**పరిచర్య చేయువారు :** ఎవరికి వారుగా మరియు సమూహముగా క్రీస్తు సమక్షంలో ఉండువిదముగా, ప్రశ్నలకు జవాబులు మరియు దేవుడు వారి రక్షకుడు అని ప్రజలు అంగీకరించు విధముగా ప్రోత్సహిస్తున్నాము.

**భోదించుట:**

**ఒకరికి – ఒకరు :** ఒకరికి ఒకరు భోధించుకొనుటకు మా అధిక ప్రాదాన్యత ఇస్తాము వారమునకు ఒక గంట క్రమమైన పద్ధతిని మేము వాడుకగా ఎన్నుకున్నాము.

**చిన్న సమూహములు :** కొన్ని సార్లు ప్రవీణులచే శిక్షణ ఇచ్చిన తరువాత చిన్న సమూహములతో పరస్పర చర్య ఏర్పాటు చేస్తాము. ఈ సమూహములు సాధారణంగా వార క్రమ పద్దతి మీద ఆధారపడినవి.

**చర్చా సభలు :** కొన్ని శిక్షణల ఒక సమయంలో గొప్ప ప్రావీణుల చేత పెద్ద ప్రాంగణములలో ఇవ్వబడును ఎప్పుడైతే ఐదు గంటలు బోధిస్తామో అప్పుడు సాధారణంగా చర్చాసభలు ఏర్పాటు చేస్తాము.

**శిక్షణ :** ఇతర బైబిల్ సంబంధమైన క్రైస్తవ ఏర్పాటును సాధన కేంద్రములో ఏర్పాటు చేస్తాము. వేరు వేరు సంఘములు మరియు సేవచేయు సమూహమునకు సహాయము చేయుటకు వారి సేవలలో మేము కలుపబడి ఉన్నాము.